# అల్లరి

ALLARI



రంగులేయండి

## చెప్పుకోండి

- ఒంటి నిండా గాయాలు. కడుపు నిండా రాగాలు?

  **మురళి**

- తెల్లటి పొలంలో నల్లటి విత్తనాలు. చేతితో చల్లుతారు. నోటితో ఏరుతారు?

  **పుస్తకం**


- ఊరికంతా ఒక్కటే దుప్పటి?

  **ఆకాశం**

## పెద్దల మాట

ప్రతిదానికీ
భయపడేవాళ్లు..
జీవితంలో ఏదీ
సాధించలేరు.

**- రవీంద్రనాథ్ ఠాగూర్**





చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.

# ఈగ

**బెంగాలీ కథ**

...✍ పత్తిపాక మోహన్

**గోపాల్** ఖండ్‌కు ఒకసారి పొరుగూరుకు పోయే పనివడ్డది. జెల్దిజెల్ది తయారయ్యి పోవుట్ల.. కీసల పైసలు వెట్టుకునుడు మరిశిపేయిండు. అంబటాల్ల అయ్యేటాళ్లకు మస్తు ఆకలి గావట్టింది. అంతట్లకే ఒక ఊరుకు జేరుకున్నడు. ఆడ తెలిసినోల్లు ఎవలూ లేరు మరి! దాంతోని అంగడి బజారు పొంట నడుసుకుంట పోవట్టిండు. గంతట్లకే ఆయినెకు ఒక మిఠాయి దుకాణం కనవడ్డది. ఆ దుకాణంల సేటు లేడు. ఆయినె కొడుకున్నడు. ఆడు జరంత అమాయకుడు. ఇగ తప్పదని ఆని తానకు వోయి. '' మీ నాయిన ఏడి?'' అంట అడిగిండు. ''బువ్వ దిననీకి లోపలికి వోయిండు'' అని జెప్పిండు పిల్లగాడు. ''సరే! నా పేరు ఈగ. నాకు బాగ ఆకలైతంది!'' అంట జెప్పి.. మిఠాయిలు, ఖార గబగబ దినవట్టిండు. గది జూశిన ఆ పిల్లగాడు ఇంట్లకు పోయి.. ''నాయినా! నాయినా! ఈగ మిఠాయిలు దింటంది!'' అంట జెప్పిండు. ''అరే! దినాం గట్లనే తింటది. తిననీ తియ్యి!'' అంట సముదాయించిండు తండ్రి. బువ్వ దిని దుకాణంలకు అచ్చి సూశెటాల్లకు.. మిఠాయిల డబ్బ పూరాత ఖాళీ అయ్యింది. ''గివ్వన్ని ఎవలు దిన్నరు?'' అంట కొడుకును అడిగిండు. ''నేను జెప్తిని గద! అచ్చినాయినె పేరు ఈగ. ఆయిన్నే ఆయిన్ని దిన్నడు. నువ్వు తిననియ్యి అంటివి!'' అంట జెప్పిండు. ఏవడో మోసం జేశిండని.. దుకాణ పాయినె నెత్తినోరు గొట్టుకున్నడు.




## పద్యం - భావం



**తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా**
**ఓగు నేరమెంచు నొరులగాంచి**
**చక్కిలంబుగాంచి జంతిక నగినట్లు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** చెడ్డవాడి వద్ద అనేక తప్పులు ఉన్నప్పటికీ.. వాడు ఇతరుల తప్పులను లెక్కిస్తూ ఉంటాడు. ఈ పరిస్థితి చక్కిలాలను చూసి.. జంతిక నవ్వినట్లు ఉంటుంది.

## తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

